# శ్రీవారి బ్రహ్మోత్సవాలు

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, అడుగడుగు దండాలవాడు, ఆపదమ్రొక్కులవాడు అయిన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 7 సోమవారంనుండి అక్టోబరు 15 మంగళవారంవరకు అత్యంత వైభవంగా, అనన్య సామాన్యంగా జరిగాయి.

ఈ తొమ్మిది రోజులు తిరుమలలో ఎటు చూసినా వేలకొలది భక్తులు, వారు చేస్తున్న గోవిందనామ గానంతో పులకించి పోయిన సప్తగిరులు దర్శనం ఇచ్చాయి. వింత వింత విద్యుద్దీపాల కాంతితో, విద్యుద్దీపాలతో తయారైన వివిధ దేవతామూర్తుల ప్రకాశంతో తిరుమలలో చీకటి అన్నది మచ్చుకు కూడా కనిపించలేదన్నది అతిశయోక్తికాదు.

ఈ బ్రహ్మోత్సవాలకు అక్టోబరు 6 ఆదివారంనాడు అంకురార్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

అక్టోబరు 7 సాయంత్రం శ్రీవారి ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమంతో ఈ బ్రహ్మోత్సవ సంరంభం ప్రారంభమైంది. బ్రహ్మోత్సవాలకు విశ్వంలోని సమస్త జీవ కోటిని, బ్రహ్మ రుద్రాది దేవతాగణాలను ఆహ్వానించటానికి గరుడుడు చిహ్నంగా గల ధ్వజాన్ని ఎగురవేస్తారు. ఈ కార్యక్రమం వైఖానస ఆగమయుక్తంగా జరిగింది. ఆలయ వేద పండితులు, అర్చకులు, అధికారులు, అశేష భక్తజనావళి జయ జయ ధ్వానాలు చేస్తుండగా ఈ ధ్వజపటం రెపరెపలాడుతూ గాలిలో ఎగిరింది. అందరినీ ఆహ్వానించ టానికి గరుడుడు అదృశ్యంగా గగనతలంలో సాగిపోయాడు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీవారిని ఉభయదేవేరులతో నాలుగుమాడ వీధులలోనూ ఊరేగించారు. ఈ ధ్వజా రోహణ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతిరావు, సభ్యుడు శ్రీ శ్రీనివాసులు, దేవస్థానం కార్య నిర్వహణాధికారి డా పి. కృష్ణయ్య, సంయుక్త కార్యనిర్వహణాధి కారులు శ్రీ పి. బాల సుబ్రహ్మణ్యం, శ్రీ ఆర్. అప్పారావు, అటవీ శాఖాధికారి శ్రీ వి. వెంకట్రామయ్య తదితర అధికార ప్రముఖులు పాల్గొన్నారు.

ఆ రాత్రి శ్రీవారు పెద్ద శేష వాహనంపై తిరుమల నాలుగు మాడ వీధులలోనూ ఊరేగి భక్తులకు దర్శనం ఇచ్చారు. శయ్యగ, ఆసనంగ పరిపరివిధాలుగ తనకు సేవ లందిస్తున్న శేషునికి అగ్ర ప్రాధాన్యం ఇస్తూ బ్రహ్మోత్సవాలలో తొలి వాహన సేవగా పెద్ద శేష వాహన సేవ జరుగు తుంది. సర్వాలంకార భూషితుడైన శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి ఈ పెద్ద శేష వాహనంపై ఊరేగి భక్తులను కరుణించారు. ఈ వాహన సేవకు ముందు బ్రహ్మరథం అగ్ర భాగాన నడిచింది. ఆ తరువాత గజ, తురగ, పదాది దళాలు, భజన బృందాలు కదలగా స్వామివారి వాహన సేవ కన్నుల పండువ అయ్యింది.

## శ్రీవారి ఆదాయం

ఈ బ్రహ్మోత్సవాలలో తిరుమల శ్రీవారికి దాదాపు 6 కోట్ల 59 లక్షల రూ ల ఆదాయం లభించింది. ఇది గత సంవత్సరం కన్న ఎక్కువ. హుండీ ద్వారా 4 కోట్ల 11 లక్షలు, ఆర్జిత సేవల ద్వారా 1 కోటి 53 లక్షలు, వగపడి ద్వారా దాదాపు 10 లక్షల రూ లు ఆదాయం లభించింది.

ఉచిత ప్రవేశం ద్వారా సుమారు 1 లక్ష 75 వేల మంది భక్తులు, ప్రత్యేక ప్రవేశంద్వారా 2 లక్షల 14 వేల మంది భక్తులు, మొత్తం దాదాపు 3 లక్షల 80 వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించు కున్నారు.

శ్రీవారి నిత్యాన్నదానంలో 2 లక్షల 62 వేల మంది ఉచిత భోజనం చేశారు. 4 లక్షల 10 వేల లడ్డూలను, ఒక లక్ష 65 వేల పులిహోర పొట్లాలను ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీవారి సేవలో దాదాపు వెయ్యిమందికి పైగా భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం పుస్తకాలు, క్యాసెట్లు అమ్మకాలద్వారా 1 లక్ష 7 వేల రూ లు ఆదాయం వచ్చింది. ధర్మప్రచార పరిషత్‌వారు దాదాపు 40 హరికథలు, 50 సంగీత కార్యక్రమాలు, 25 భజన కార్యక్రమాలు, 25 నృత్య కార్యక్రమాలు నిర్వహించారు.

వార్తాలహరి

అక్టోబరు 8 మంగళవారం ఉదయం శ్రీవారు చిన్న శేష వాహనంపై ఊరేగారు. ద్వాపర యుగంనాటి శ్రీకృష్ణుని లీలలను స్ఫురణకు తెస్తూ మురళీధరుడైన లోకపాలకుడు శ్రీనివాసుడు చిన్న శేష వాహనాన్ని అధిరోహించి భక్తులను కరుణించారు. భక్తుల గోవిందనామ స్మరణ మధ్య శ్రీవారి చిన్న శేష వాహన సేవ అత్యంత వేడుకగా జరిగింది. తిరుమలే రేపల్లెగ భక్తులే గోపగోపికలు కాగా అలనాటి రేపల్లెను జ్ఞప్తికి తెస్తూ శ్రీవారు తిరువీథుల్లో తిరిగారు. దివ్యాభరణ భూషితులైన స్వామివారిని దర్శించడానికి రెండు కళ్లూ చాలవని భక్తులు వేనోళ్ల కొనియాడారు.

ఆ రాత్రి శ్రీవారు చదువుల గీర్వాణి సరస్వతీ దేవి రూపంతో హంస వాహనంపైన తిరు వీథులలో తిరిగి భక్తులకు కనువిందు చేశారు. వాహన సేవకు ముందు రంగనాయక మండపంలో స్వామివారికి ఆస్థానం నిర్వహించారు. అక్కడి నుంచి స్వామివారిని ఊంజలమండపంవద్దకు తీసుకువచ్చి ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితులై సరస్వతీ రూపంలో స్వామివారు నాలుగు మాడ వీథులలోను అడుగడుగున హారతులందుకుంటు ఊరేగి భక్తులను కరుణించారు.

అక్టోబరు 9 బుధవారంనాడు శ్రీవారు సింహవాహనారూఢుడై తిరుమల మాడ వీథులలో ఊరేగారు. తన శౌర్య పరాక్రమాలను చాటుతూ స్వామివారు స్వర్ణ ఖచిత సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. శ్రీవారిని యోగ నరసింహ స్వామివారి అవతారంలో సర్వాభరణాలు అలంకరించి వాహన మండపంవద్దకు తీసుకు వచ్చారు. అనంతరం సింహ వాహనంపై స్వామి వారిని అధిరోహించి వాహన సేవను నిర్వహించారు. శ్రీవారి వాహనానికి ముందు రథ, గజ, తురగ, పదాతి దళాలు, భజన బృందాలు గోవిందనామ గానం చేస్తూ నడిచాయి.



తిరుమలలో ఫల పుష్ప ప్రదర్శనను ప్రారంభిస్తున్న దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పప్పుల చలపతిరావు, ఫోటోలో టి.టిడి. కార్యనిర్వహణాధికారి డా పి. కృష్ణయ్య, అటవీ శాఖాధికారి శ్రీ వి. వెంకట్రామయ్యలను చూడవచ్చు.

ఆ రాత్రి శ్రీవారు ముత్యపు పందిరి వాహనంపై ఊరేగి భక్తులను కరుణించారు. సర్వాలంకార భూషితులైన స్వామివారి వాహనానికి ముందు అలంకృత గజ, తురగాది దళాలు, భజన బృందాలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

అక్టోబరు 10 గురువారం ఉదయం స్వామివారు కల్పవృక్ష వాహనంపై కొలువుదీరి భక్తులను కరుణించారు. సకల కామితార్థ ప్రదాయిని అయిన కల్పవృక్ష వాహనం భక్తులు కోరిన కోరికలు తీర్చే శక్తికలది. సర్వాలంకార శోభితుడై ఉభయ దేవేరులతో కల్పవృక్ష

## విద్యుద్దీపాలంకరణకు 300 మంది కృషి

శ్రీవారి భక్తులు తిరుపతిలో అడుగు పెట్టిన క్షణం నుంచి తిరుమల చేరేంతవరకు అడుగడుగున అత్యంత వైభవంగ అలంకరించిన విద్యుద్దీపాలు, విద్యుద్దీపాలతో తయారు చేసిన వివిధ దేవతామూర్తులు దేదీప్య మానంగ వెలిగిపోతూ దర్శన మిస్తాయి.

తిరుమల తిరుపతి దేవస్థానం విద్యుత్తు శాఖకు చెందిన దాదాపు 300 మంది సిబ్బంది నెల రోజులపాటు అహోరాత్రాలు కృషి చేసిన ఫలితమే ఈ విద్యుద్దీపా లంకరణ. తి.తి. దేవస్థానం డివిజనల్ ఇంజనీరు శ్రీ డి. మల్లేశ్వర శర్మ ఆధ్వర్యంలో, ఇ.ఇ. లు శ్రీ కె. చిరంజీవి, శ్రీ కె. కైలాసనాథ్, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, 16 మంది ఎ.ఇ. లు, 250 మంది సిబ్బంది కలిసి ఈ విద్యుద్దీపాలంకరణలో ప్రముఖ పాత్ర వహించారు. భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది కటౌట్ల పరిమాణాన్ని కొంత తగ్గించారు.

**తిరుమల తిరుపతి దేవస్థానముల**

**వెబ్ సైట్ మరియు ఇ. మెయిల్ నెంబర్లు**

**Website :** WWW.tirumala.org & WWW.tirupati.org

**Email :** Webmaster @ tirumala.org

**సేవాటికెట్లు మరియు గదుల రిజర్వేషన్లకు**

WWW.TTD SEVA ONLINE.COM

వాహనాన్ని అధిరోహించి స్వామివారు తిరుమల తిరువీధులలో తిరుగుతూ భక్తకోటిని కరుణించారు.

ఆ రాత్రి సర్వభూపాల వాహనంపై శ్రీవారు ఉభయ దేవేరులతో ఊరేగి భక్తులకు నేత్రోత్సవం కలిగించారు. సర్వాలంకార శోభితుడై పట్టుపీతాంబరాలు ధరించి ఒక చేతిలో జారి, మరొక చేతిలో కమండలంతో నాలుగు మాడ వీధులు తిరిగిన శ్రీవారిని దర్శించి భక్తులు పులకించిపోయారు.

అక్టోబరు 11 శుక్రవారంనాడు ఉదయం శ్రీవారు మోహినీ అవతారంలో భక్తులను కనువిందు చేశారు.

జగన్మోహన రూపుడైన జగన్నాథుడు సకల జనులను సమ్మోహపరచే మోహినీ రూపంలో భక్తులను కరుణించారు. దేవ దానవుల అమృత మథన కాలంలో ధర్మ రక్షణార్థం శ్రీ మహావిష్ణువు మోహినీ అవతారం దాల్చారు. ఆ తీరుకు దర్పణం పట్టే విధంగా శ్రీవారికి నేడు మోహినీ అవతార సేవ జరిగింది. శ్రీవారిని ఉదయం ఆస్థానమండపం నుంచి వాహన మండపంవద్దకు చేర్చి అర్చకులు అలంకరించారు. సర్వాలంకార శోభితంగా దంతపు పల్లకిలో చేతిలో బంగారు చిలుకను ధరించి మోహినీ రూపంలో స్వామి అతివలు సంయితం ఆశ్చర్యపడేలా నాలుగు మాడ వీథులలో ఊరేగారు.

## సోలార్ కుకింగ్ సిస్టమ్ ప్రారంభం

ప్రపంచంలోనే అతి పెద్ద సోలార్ స్టీమ్ కుకింగ్ సిస్టమ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో అక్టోబరు 11 శుక్రవారంనాడు ప్రారంభించారు. శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ 1.11 కోట్ల వ్యయంతో నెట్ క్యాప్ వారి సహాయంతో నిర్మించిన ఈ సిస్టమ్‌ద్వారా రోజుకు 30 వేల మందికి నిత్య అన్నదాన క్యాంటిన్‌లో భోజనాలను తయారు చేయవచ్చు. గత ఏడాది సెప్టెంబరు 24 న ముఖ్యమంత్రి దీనికి శంకుస్థాపన చేశారు. రికార్డు సమయంలో దేవస్థానం ఈ సోలార్ కుకింగ్ సిస్టమ్‌ను నిర్మించింది. దానితోపాటు రూ 2.65 కోట్లతో నిర్మించిన అదనపు కల్యాణకట్ట భవనాన్ని కూడ ప్రారంభించారు. ఈ సందర్భంగ భవనం సమీపంలో ముఖ్యమంత్రి ఓ మొక్కను నాటారు. అనంతరం భవనంలోని సౌకర్యాలను పరిశీలించారు.

## గరుడోత్సవం

ఆ రాత్రి బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధానమైన గరుడోత్సవం జరిగింది. శ్రీమన్నారాయణుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది గరుడవాహనం. ఆ వాహనాన్ని అధిరోహించి సర్వాలంకార శోభితుడై స్వామివారు భక్తులను కరుణించారు. గరుడారూఢుడైన శ్రీవారిని దర్శించడానికి లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తిరుమలలో ఎటుచూసినా భక్తజనం తప్ప మరేమీ కనిపించ లేదు. స్వామివారిని దర్శించగానే భక్తజనం చేసిన గోవిందనామ స్మరణతో భూ నభోంతరాళాలు దద్దరిల్లాయి.

స్వామివారి మూలవరులు ధరించే ప్రత్యేక ఆభరణాలైన, అత్యంత ప్రాచీనమైన మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ హారం వంటి ఆభరణాలను ఉత్సవమూర్తికి అలంకరించారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆ రోజు సాయంత్రం స్వామివారి ఆలయం ఎదురుగా వున్న బేడి ఆంజనేయస్వామివారి ఆలయంవద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరు కున్నారు. అక్కడ ఆలయ అర్చకులు ముఖ్య మంత్రి తలకు పట్టు వస్త్రాలను చుట్టి ఆయన ప్రభుత్వం తరపున తీసుకువచ్చిన పట్టు వస్త్రాల పళ్ళాలను ఆయన శిరస్సుపై వుంచారు. తన సతీమణి శ్రీమతి భువనేశ్వరితోపాటు రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టువస్త్రాల పళ్లెంతో ఆలయం లోకి ప్రవేశించి శ్రీవారికి సమర్పించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీవారి ఆలయ మహద్వారంవద్ద రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ దండు శివరామరాజు నేతృత్వంలో సాంప్రదాయపూర్వకమైన ఇస్తికపాల్ స్వాగతం

లభించింది. స్వామివారిని దర్శించిన అనంతరం రంగనాయక మండపంలో ముఖ్య మంత్రిని వేదపండితులు ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వెంట కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ ప్రమోద్ మహాజన్, రాష్ట్ర మంత్రులు శ్రీ కోడెల శివప్రసాదరావు, శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, శ్రీ డి. ఆంజ నేయులు, శాసనసభ్యులు శ్రీ పరసా రత్నం, శ్రీ ఆర్. రాజశేఖరరెడ్డి, శ్రీ చదలవాడ కృష్ణ మూర్తి, దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతిరావు, పాలకమండలి సభ్యులు శ్రీ డి. రామానాయుడు, శ్రీ మనోజ్ కుమార్ సంతాలియా, తిరుపతి మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కందాటి శంకర్‌రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి డా పి. కృష్ణయ్య తదితర అధికార ప్రముఖులు వున్నారు.

ఈ సందర్భంగ ముఖ్యమంత్రి తిరుమల తిరుపతి దేవస్థానం 2003 సం పు క్యాలండర్‌ను విడుదల చేశారు.

అక్టోబరు 12 శనివారం ఉదయం శ్రీవారికి హనుమంత వాహన సేవ జరిగింది. నవ విధ భక్తులలో దాస్యంతో తరించిన భక్తాగ్ర గణ్యుడైన హనుమంతుడు తన హృదయం లోనే సీతారాములను ప్రతిష్టించుకొని పరవ శించి ఆరాధించిన భక్తశ్రేష్ఠుడు. అంజనాదేవి తిరుమలలోనే ఆంజనేయుని కుమారునిగా పొందింది.

దాస్య భక్తితో తనను అర్చించి తరించ మని చాటిచెపుతూ శ్రీవారు హనుమంత వాహనాన్ని అధిరోహించి తిరుమల నాలుగు వీధులలో ఊరేగి భక్తులను కరుణించారు.

ఆ సాయంత్రం శ్రీవారికి రథరంగ డోలోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. స్వర్ణ రథాన్ని అధిరోహించిన శ్రీవారి వైభవాన్ని చూసి శ్రీవారి ఆలయమే తమ కళ్ల ముందుకు కదలివచ్చిందా అని భావించి భక్తులు పరవశించిపోయారు. శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాస ప్రభువు స్వర్ణ రథంపై ఆశీనుడై నాలుగు మాడ వీధులలోనూ ఊరేగారు. ఈ స్వర్ణ రథోత్సవాన్ని తిలకించ డానికి లక్షల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. రథోత్సవానికి దాదాపు 3 గంటల ముందు నుంచే భక్తులు ఓపికగా నిరీక్షించసాగారు. స్వామివారి దర్శనానికి ఎంతో ఓపికగా వేచి వున్న భక్తులు సర్వాలంకారాలతో సర్వాధిపతి స్వర్ణరథంపై రావడాన్ని చూసి జన్మ ధన్య మైందని భావించి పులకించిపోయారు.


మొక్కను నాటుతున్న ముఖ్యమంత్రి


ముత్యపు పందిరి వాహనంలో ఊరేగుతున్న శ్రీవారు. వాహనానికి ముందు నడుస్తున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ దండు శివరామరాజు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతిరావు, ఇఓ. డా పి. కృష్ణయ్య

ఆ రాత్రి స్వామివారు గజ వాహనాన్ని అధిరోహించి ఊరేగారు.

అక్టోబరు 13 ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహనంలోను, రాత్రి చంద్ర ప్రభ వాహనంలోను శ్రీవారు ఊరేగి భక్తులను కరుణించారు.

అనంత కోటి సూర్యప్రభల తేజో విరాజిత మూర్తి అయిన శ్రీవారు సూర్యుడినే తన వాహనంగా మలచుకొని తిరుమల తిరు వీధులలో తిరిగారు.

ఆ రాత్రి స్వామివారు చంద్రప్రభ వాహనాన్ని అధిరోహించి చల్లని దృక్కులతో భక్తులను కరుణించారు. ఈ సందర్భంగా స్వామివారి పాదాల చెంత గజేంద్రమోక్షం సందర్భాన్ని జ్ఞప్తికి తెస్తూ బంగారు ఏనుగు,

## మహతిలో.....

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో వివిధ ప్రత్యేక సంగీత, నృత్య, హరికథా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో మద్రాసుకు చెందిన శ్రీ కె.బి. చెల్లప్ప బృందం, సికిందరాబాదుకు చెందిన శ్రీమతి టి. తులసి బృందం, బెంగుళూరుకు చెందిన శ్రీమతి శాంతారావు బృందం, విశాఖ పట్టణంకు చెందిన కుమారి ఎస్. శ్రీవాణి బృందం, తిరుపతికి చెందిన శ్రీమతి ఎస్. వరలక్ష్మి బృందం, విశాఖ పట్టణంకు చెందిన అన్నమయ్య సంకీర్తన నికేతన్, హైదరాబాదుకు చెందిన మధుర సుధామయి, చెన్నైకు చెందిన శ్రీ ఎం. శ్రీనివాస బృందం, శ్రీ ఎం.ఎస్. రామచంద్రన్ బృందం, తిరుచ్చికి చెందిన శ్రీ టి.కె.వి. రామానుజా చార్య బృందం సంగీత కార్య క్రమాల్లో పాల్గొన్నాయి.

నృత్య కార్యక్రమాలలో తిరుపతికి చెందిన శ్రీమతి పద్మా పుట్టు, డోంబివ్లికి చెందిన కళాంజలి స్కూల్ ఫైన్ ఆర్ట్స్, తెనాలికి చెందిన కుమారి బి. రంగనాయకి, శ్రీకాళహస్తికి చెందిన కుమారి మౌనిక, హైదరాబాదుకు చెందిన శ్రీ ప్రసన్నా డి. ఆనంద్, శ్రీకాకుళంకు చెందిన శ్రీమతి ఎ. రవళిప్రియ, నెల్లూరుకు చెందిన ఎస్. గాయత్రి రవికుమార్, తిరుపతికి చెందిన శ్రీ కె. రవి కుమార్, శ్రీమతి వి.కె. శశికళ బృందాలు పాల్గొన్నాయి.

**సేకరణ : డా కలువగుంట రామమూర్తి**



శ్రీవారి స్వర్ణ ఛత్రం

మొసలి ప్రతిమలను వుంచారు. ముత్యాల ఆభరణాలను, తెల్లని మల్లెల దండలను, తెల్లని వస్త్రాలను ధరించి చల్లగా చూస్తున్న స్వామివారిని దర్శించి భక్తులు పులకించి పోయారు. స్వామివారి కరుణా కటాక్షం చంద్రుని వెన్నెలలా అత్యంత చల్లగా వుండి కాపాడుతుందని భక్తులు భావించారు.

## రథోత్సవం

అక్టోబరు 14 సోమవారం ఉదయం శ్రీవారికి అత్యంత వైభవంగా రథోత్సవం జరిగింది. రథాన్ని అధిరోహించిన శ్రీనివాసుని దర్శిస్తే పురుజన్మ వుండదని భక్త జనకోటి నమ్మకం. ఆ కారణంగ తిరుమల అంతా జన సముద్రంతో నిండిపోయింది. ఇసుక వేస్తే రాలనంత మంది జనం శ్రీనివాసుని రథోత్సవ దర్శనార్థం తిరుమల చేరుకున్నారు.

తిరువీథుల మెరసీని దేవదేవుడు అని అన్నమయ్య అన్నట్లు రథాన్ని అధిరోహించి అత్యంత వైభవంగ శ్రీవారు తిరుమల మాడ వీథులలో ఊరేగారు. భక్తులు చేసిన గోవింద గానంతో తిరుమల గిరులు పులకించి పోయాయి. దాదాపు మధ్యాహ్నం వరకు ఈ రథోత్సవం కొనసాగింది. అడుగడుగున నీరాజనాలందుకుంటు స్వామివారి రథం ఆలయ మాడ వీథులలో సంచరించింది.

ఆ రాత్రి స్వామివారు కల్కి అవతారంలో అశ్వ వాహనాన్ని అధిరోహించి అందరినీ పులకింపచేశారు.

అక్టోబరు 15 మంగళవారం ఉదయం జరిగిన చక్రస్నానంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో భాగంగా లక్షలాదిమంది భక్తులు స్వామివారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు.

ఆ రోజు ఉదయం శ్రీవారిని ఉభయ దేవేరులను, శ్రీ చక్రత్తాళ్వారును అర్చక

స్వాములు శ్రీవారి పుష్కరిణి చెంతవున్న శ్రీ వరాహస్వామివారి ఆలయంవద్దకు తీసుకొని వచ్చారు. సంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదపఠనం చేస్తుండగ అర్చకులు శ్రీవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆ తరువాత చక్రత్తాళ్వారును శ్రీవారి పుష్కరిణిలో స్నానం చేయించారు. ఆ మధుర క్షణం కోసం అంత సేపటి నుంచి వేచి చూస్తున్న లక్షలాది మంది భక్తులు పుష్కరిణిలోకి దిగి స్నానాలు ఆచరించారు. ఈ కార్యక్రమంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

బ్రహ్మోత్సవాలకై విచ్చేసిన భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను దేవస్థానం చేసింది. ముందు వచ్చినవారికి ముందు అన్న పద్ధతిలో వసతిని కేటాయించారు. వాహనాల రాక పోకలకై ఘాటురోడ్డును 24 గంటలు తెరచి వుంచారు. దేవస్థానం ప్రచురించిన ఆధ్యాత్మిక పుస్తకాల అమ్మకాల కేంద్రాలను, సమాచార కేంద్రాలను వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. వైద్య సేవలను నిరంతరాయంగా అందించారు.

భక్తులకై తిరుమలలో ఇరవైకి పైగా మరుగు దొడ్లను శాశ్వత ప్రాతిపదికన, 40 కి పైగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్మించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డా  పి. కృష్ణయ్య తెలిపారు. రైల్వే స్టేషను, బస్టాండు లలో ప్రత్యేక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిత్యాన్నదానంలో రోజు 35 నుండి 45 వేల మంది భక్తులకు భోజన సౌకర్యం కల్పించామని, బ్రహ్మోత్సవాలను పర్యవేక్షిం చేందుకు ప్రత్యేకంగా కంట్రోలు రూంను ప్రారంభించామని, శ్రీవారి ప్రసాదాలను త్వరిత గతిన అందించేందుకు అధిక కౌంటర్లను ప్రారంభించామని, భక్తులు నీటిని సాధ్య మైనంత పొదుపుగా వాడుకోవాలని, పారి శుద్ధ్యం ఏ మాత్రం దెబ్బతినకుండ చూడాలని ఇ.ఓ. డా  పి. కృష్ణయ్య తెలిపారు.

## అన్నమాచార్య కళామందిరంలో.....

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగ తిరుపతిలోని అన్నమా చార్య కళామందిరంలో ఎన్నో ప్రత్యేక సంగీత, నృత్య కార్యక్రమాలు జరిగాయి. సంగీత కార్యక్రమాలలో నెల్లూరుకు చెందిన శ్రీ జె. బాలార్క బృందం, చెన్నైకు చెందిన కారైకుడి ఆర్. మణి బృందం, చెన్నైకు చెందిన శ్రీ బి.వి. బాలసాయి, శ్రీ దుర్గాప్రసాద్ బృందం, విశాఖపట్టణానికి చెందిన బోణాల శంకర ప్రకాష్, ముళ్ళపూడి శ్రీరామమూర్తి బృందం, సికిందరాబాదుకు చెందిన శ్రీ ఎస్. చంద్రశేఖర్ బృందం, హైదరాబాదుకు చెందిన రేవతి రత్నస్వామి బృందం, బెంగుళూరుకు చెందిన ఆచార్య టి.ఎస్. రామ బృందం పాల్గొన్నాయి.

నృత్య కార్యక్రమాలలో చెన్నైకు చెందిన కుమారి అంజనా సఖి, శ్రీమతి రాజేశ్వరి సాయినాధ్, హైదరాబాదుకు చెందిన కుమారి స్మితా మాధవ్, ఏలూరుకు చెందిన శ్రీ కె.వి. సత్యనారాయణ, హైదరాబాదుకు చెందిన శ్రీమతి చిత్రా నారాయణ, బెంగుళూరుకు చెందిన శ్రీ రంజనీ గణేష్ రమేష్ బృందం, శివల విజయదుర్గ, శివల విజయ శారద తదితరులు పాల్గొన్నారు.

**సేకరణ : డా  కోటపాటి రాధారమణ**

## శ్రీవారి సేవ

ఈ బ్రహ్మోత్సవాలలో శ్రీవారి సేవ కార్యక్రమం క్రింద వెయ్యికి పైగా శ్రీవారి సేవకులు తిరుమలలోని వివిధ ప్రదేశాలలో భక్తులకు సేవలను అందించారు. అన్నూరుకు చెందిన శ్రీ సి. జగన్నాథం బృందం, సేలంకు చెందిన పి.పి. కుప్పలు బృందం, హైదరాబాదుకు చెందిన శ్రీ రామకృష్ణ ఆధ్యాత్మిక సంఘంవారు, ఈరోడ్డుకు చెందిన అఖిల భారత సేవాసంఘంవారు, హైదరాబాదుకు చెందిన సుదర్శనం బృందం, రంగంపేట ఎం.వి.వి.ఎస్.ఆర్. గుప్త బృందం, చెన్నైకు చెందిన శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధి మండలివారు, గుంటూరుకు చెందిన కె. నరసింహారావు బృందం, సేలంకు చెందినశ్రీ

## కొత్త బస్సులు ప్రారంభం

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తిరుమల డిపోకు చెందిన 60 కొత్త బస్సులను తిరుమల బస్టాండులో దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతి రావు అక్టోబరు 7 సోమవారంనాడు ప్రారంభించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను దృష్టిలో వుంచు కొని భక్తుల సౌకర్యార్థం ఈ బస్సులను ఏర్పాటు చేశారు. పాలక మండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతిరావు, దేవస్థానం కార్య నిర్వహణాధికారి డా  పి. కృష్ణయ్య పచ్చ జండాలను ఊపడంద్వారా ఈ 60 కొత్త బస్సులు భక్తుల సేవకు సిద్ధమయ్యాయి.

## తిరుమల ఆస్థానమండపంలో.....

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగ తిరుమలలో వున్న ఆస్థానం మండపంలో వివిధ సంగీత, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ప్రతి నిత్యం వేద పారాయణంతో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ ముదివర్తి కొండమాచార్యులచే గీతా పారాయణం జరిగింది.

ఈ కార్యక్రమాలలో హంపికి చెందిన గాయత్రి నవాడే, రాజమండ్రికి చెందిన శ్రీ పి. సుబ్రహ్మణ్య శర్మ, తిరుపతికి చెందిన కె. ఆదినారాయణ శెట్టి, బెంగుళూరుకు చెందిన పండిట్ వినాయక్ తొర్వి, తిరుపతికి చెందిన స్వామి స్వరూపానంద, మెదక్‌కు చెందిన శ్రీ లక్ష్మణయ్య, ఉజ్జయినికి చెందిన శ్రీ రంగనాథాచార్య, విజయవాడకు చెందిన శ్రీ ఎస్. సూర్యనారాయణ, తెనాలికి చెందిన శ్రీమతి మామిడి సరస్వతి, హైదరాబాదుకు చెందిన శ్రీమతి వేదవతి ప్రభాకర్, యు. అంకయ్య, స్వామి సర్వేశ్వరానంద, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీమతి ఎం. రమణకుమారి, విజయవాడకు చెందిన ఈ సూర్యారావు, మహబూబ్‌నగర్‌కు చెందిన డా పి. ఎల్లారెడ్డి, ఎల్లాయపల్లికి చెందిన బ్రహ్మచారి విస్మృత చైతన్య, అనంతపురానికి చెందిన శ్రీమతి జె. నాగమణి, అక్కివరానికి చెందిన మాతా త్యాగమయా నంద, చోడవరానికి చెందిన శ్రీమతి కె. ఇందిరాబాల, చెన్నైకు చెందిన శ్రీ ఎన్. మురళీధరన్, కర్నూలుకు చెందిన డా ఎం. బ్రహ్మానందశాస్త్రి, నెల్లూరుకు చెందిన శ్రీ వి. వామనమూర్తి, పెద్దాపురంనకు చెందిన స్వామి ఓంకారానందగిరి, మదనపల్లెకు చెందిన కదిరి నరసింహులు, విజయవాడకు చెందిన రాజగోపాల్, గండిపాలెంకు చెందిన స్వామి ప్రసన్నానంద, తిరుపతికి చెందిన ఆకెళ్ల విభీషణ శర్మ, విజయవాడకు చెందిన స్వామి భిక్షమయ్య గురూజి, చెన్నైకు చెందిన శ్రీ గోకేటి రామారావు, తిరుపతికి చెందిన స్వామి రేవతి రమణదాస్, శ్రీకాళహస్తికి చెందిన బి. ఈశ్వర్, పుట్టపర్తికి చెందిన శ్రీ ఆర్. కృష్ణమూర్తి, శ్రీమతి పద్మజ, విజయవాడకు చెందిన స్వామి శశికాంతానంద, నెల్లూరుకు చెందిన శ్రీ పి. నారాయణాచార్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతిరోజు ఈ కార్యక్రమాలు ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యాయి. వేదపారాయణం, గీతాపారాయణం, మహాత్ముల సందేశాలు, విష్ణు సహస్రనామ పారాయణం, పురాణ ప్రవచనం, హరికథ, అన్నమయ్య విన్నపాలు, సంగీత కార్యక్రమాలు, హరికథలు మొదలైనవన్నీ నిర్వహించారు.

తిరుమలలోని పిలిగ్రిమ్ అమెనిటీస్ కేంద్రాల్లో సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటలవరకు హరికథా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో తిరుపతికి చెందిన శ్రీమతి టి. లక్ష్మీరాజ్యం, శ్రీమతి కె. మల్లీశ్వరి, శ్రీ బి. గోపాలకృష్ణయ్య, కుమారి టి. సుందరమ్మ, శ్రీమతి ఎ. వరలక్ష్మి శ్రీ పి.పి. సుబ్రహ్మణ్యం, నెల్లూరుకు చెందిన దేగా వెంకటసుబ్బయ్య, తిరుపతికి చెందిన కుమారి టి. సుందరమ్మ, శ్రీ కె. చంద్రశేఖర్, శ్రీ జి. చంద్రశేఖర్, శ్రీమతి జె. కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

**సేకరణ : జె. బాలసుబ్రహ్మణ్యం**

అన్నమయ్య ఆశ్రమం, చెన్నైకు చెందిన కె.ఎస్.ఎల్. అనూరాధా బృందం, బెంగుళూరుకు చెందిన బి.ఎల్. భాగ్యలక్ష్మి బృందం, విశాఖపట్టణానికి చెందిన శ్రీమద్ రామాయణ పారాయణ సంఘం, బెంగుళూరుకు చెందిన కె.ఎల్. భాగ్యలక్ష్మి బృందం తదితర బృందాలు పాల్గొన్నాయి. ముఖ్యంగ వికాస తరంగణికి చెందిన వారు దాదాపు 300 మంది ఈ సేవలో పాల్గొన్నారు.

## ఫలపుష్ప ప్రదర్శన

తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యాన వన శాఖ వినూత్నంగా తీర్చిదిద్ది తిరుమలలో ఏర్పాటు చేసిన ఫల పుష్ప ప్రదర్శనను అక్టోబరు 7 సోమవారంనాడు దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతి రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి డా పి. కృష్ణయ్య, అటవీశాఖాధికారి శ్రీ వి. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఈ ప్రదర్శనలో పుష్పాలతో ఏర్పాటు చేసిన వివిధ కటౌట్లు, కూరగాయలతో తయారుచేసిన వివిధ దేవతామూర్తుల ప్రతిమలు భక్తులను ఎంతో ఆకర్షించాయి. ప్రధానంగా గుమ్మడికాయలతో తయారు చేసిన దుర్గాదేవి విగ్రహం, అందరినీ ఎంతో ఆకర్షించాయి. ఈ దఫా దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచే కాక ఇతర దేశాలనుంచి కూడా భక్తులు స్వామివారి కైంకర్యాలకై అరుదైన పుష్పాలను పంపడం విశేషం. అండమానుకు చెందిన ఒక భక్తుడు అంతూర్య అనే విలువైన పుష్పాలను రవాణా ఖర్చులు కూడా తానే భరించి శ్రీవారి కైంకర్యానికై పంపారు.

## రూ 5 లక్షల విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీ వేంకటేశ్వర నిత్య అన్నదానం ట్రస్టుకు విశాఖ

పట్టణానికి చెందిన ఓ భక్తుడు 5 లక్షల రూ    ల విరాళాన్ని అందజేశారు.

## ప్రాణదాన ట్రస్టుకు రూ 5 లక్షల విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానం పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రవేశపెట్టిన ప్రాణ దాన ట్రస్టుకు తిరుపతికి చెందిన మున్సిపల్ మాజి వైస్ ఛైర్మన్ శ్రీ ఎం. వెంకట రమణ రూ 5 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ చెక్కును ఆయన అక్టోబరు 14 సోమవారంనాడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డా    పి. కృష్ణయ్యకు అందజేశారు. ఇందుకుగాను తాను తన స్నేహితుల నుంచి విరాళాలను సేకరించి నట్లు శ్రీ వెంకటరమణ తెలిపారు.

## శ్రీవారిపోటు ఆధునీకరణ

తిరుమల శ్రీవారి పోటు ఆధునీకర ణకు అయ్యే ఖర్చును భరించడానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు అయిన శ్రీ డి.కె. ఆదికేశవులునాయుడు ముందుకు వచ్చారని, దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతిరావు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్స వాలు ముగిసిన సందర్భంగ తిరుమలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. ముఖ్యమంత్రి సూచనలమేరకు తిరుమల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు, అందులో భాగంగ శ్రీవారి పోటును ఆధునీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీవిల్లిపుత్తూరు మాలలు

ఎంతో ప్రాశస్త్యం వున్న శ్రీ విల్లి పుత్తూరు మాలలు అక్టోబరు 10 గురువారం నాడు తిరుమలకు చేరాయి. పరమ భక్తురాలైన శ్రీమతి ఆండాళ్ తిరుమలేశుణ్నే తన భర్తగా భావించేది. ఆమె ధరించిన మాలలను గరుడ సేవనాడు శ్రీవారికి ధరింపజేయడం ఆన వాయితీ. తమిళనాడులోని శ్రీవిల్లి పుత్తూరులో వున్న ఆండాళ్ ఆలయంలో ఆమె ధరించిన మాలలను అంతకుముందు రోజు తీసుకు వచ్చి స్వామివారి గరుడసేవకు సమర్పించారు. ఇది ఎంతో కాలంగా వస్తున్న ఆచారం.

## క్యాసెట్ విడుదల

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగ టి.టి.డి. రికార్డింగ్ ప్రాజెక్టు రూపొందించిన మూడు వీడియో క్యాసెట్లను, ఒక సి.డి.ని. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పప్పల చలపతిరావు అక్టోబరు 15 మంగళవారంనాడు విడుదల చేశారు. ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ బాపు, సుప్రసిద్ధ రచయిత శ్రీ ముళ్లపూడి వెంకట రమణ, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం కలసి తయారుచేసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ప్రముఖ కూచిపూడి నృత్యకళాకారిణి శ్రీమతి శోభానాయుడు తయారుచేసిన శ్రీకృష్ణ శరణం మమ, శ్రీకృష్ణ పారిజాతం అనే వీడియో క్యాసెట్లను శ్రీ పప్పల చలపతిరావు విడుదల చేశారు.

కృషి మల్టీ మీడియా సహకారంతో దేవస్థానం తయారు చేసిన శ్రీ విష్ణు సహస్రనామం సి.డి.ని కూడా ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరక్టర్ డా    మేడసాని మోహన్, కార్యనిర్వహణాధికారి డా    పి. కృష్ణయ్య, పాలక మండలి సభ్యులు శ్రీ శ్రీనివాసులు, శ్రీ సూర్య నారాయణ, ప్రా పంచముఖి తదితర అధికార ప్రముఖులు పాల్గొన్నారు.



## డయల్ యువర్ ఇ.ఓ.!

## ఇ.ఓ. తో మాట్లాడండి!

### డయల్ యువర్ ఇ.ఓ.!

యాత్రికులకు అపూర్వ అవకాశం! ఏ ప్రాంతం నుంచైనా మీరు నేరుగా కార్య నిర్వహణాధికారితో మాట్లాడవచ్చు!

శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి సౌకర్యం తదితర విషయాలపై మీ సలహాలు, సూచనలు, సమస్యలు అన్నీ నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారితో మాట్లాడండి. సలహాలు చెప్పండి! సూచనలు చెయ్యండి!!

**ప్రతి శుక్రవారం మీరు నేరుగా ఇ.ఓ.తో మాట్లాడవచ్చు.**

**ఫోన్ నెం: 08574   77261**

**సమయం : ఉ    8-30 నుండి 9-00 గంటలవరకు**

ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోండి! తి.తి. దేవస్థానం యాత్రికులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు మీ సూచనలివ్వండి.

ఈ కూపను కత్తిరించండి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.



# సప్తగిరి

(ఆధ్యాత్మిక మాసపత్రిక)

## చందా నమోదు పత్రము.

1. పేరు మరియు చిరునామా :
(విడి విడి అక్షరాలలో వ్రాయండి)

2. కావలసిన భాష : ☐ తెలుగు ☐ తమిళం ☐ కన్నడం ☐ హిందీ ☐ ఇంగ్లీషు

3. సంవత్సర/ జీవిత చందా :

4. చందా పునరుద్దరణ :
(అ) చందా నెంబరు :
(ఆ) భాష :

5. చెల్లించిన మొత్తం :

6. చెల్లించిన విధం :

నగదు (యం.ఆర్.టి. నెం.) తేది :

యం.ఓ (కూపన్ నెం.) తేది :

డి.డి. నెం. తేది :

ప్రదేశము :

తేది : చందాదారుని సంతకము

★ సప్తగిరి సంవత్సర చందా రూ 60, జీవిత చందా రూపాయలు 500 లు.

★ సప్తగిరి చందాదారులుగా చేరదలచుకొన్నవారు (చందాను పునరుద్దరించు కోదలచినవారు ఈ కూపనును ఉపయోగించుకోవచ్చు.

★ ఈ కూపను కత్తిరించి పూర్తి వివరాలను వ్రాసి ''సంపాదకుడు, సప్తగిరి కార్యాలయం, కె.టి.రోడ్డు, తిరుపతి'' వారికి పంపాలి.

శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు, రిజర్వేషన్లకై ఈ క్రింది నెంబర్లకు ఫోను చేసి తెలుసుకోవచ్చు.

ఎస్.టి.డి. కోడ్ : 08574

ఫోన్ నెంబర్లు

77933

79277

77777 ఎక్స్‌టెన్షన్, 3679, 3589 (తిరుమల)

తిరుమల కలియుగ వైకుంఠము. అతి పవిత్ర పుణ్యక్షేత్రము. భక్తులు తిరుమలను పవిత్రం గాను, పరిశుభ్రంగాను వుంచాలి. కేవలం శ్రీవారి దర్శనం కోసం మాత్రమే తిరుమలకు రావాలి. ధూమపానం, మత్తు పదార్థ సేవనం ఏ మాత్రం చేయ కూడదు. అవి తిరుమలలో నిషిద్ధాలు.